నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
4 సెప్టెంబర్ 2024
పేజీలు 8

**శ్రీజ ఆకుల**

వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ లాగోస్-2024 టోర్నీలో తెలంగాణ ప్యాడ్లర్ శ్రీజ ఆకుల విజయం సాధించింది. లాగోస్ (నైజీరియా)లో జూన్ 23న జరిగిన సింగిల్స్‌లో శ్రీజ చైనాకు చెందిన డింగ్ యిజీపై గెలిచింది. దీంతో ఈ టోర్నీలో సింగిల్స్ టైటిల్ నెగ్గిన తొలి భారత ప్యాడ్లర్‌గా రికార్డులకెక్కింది. మహిళల డబుల్స్‌లో శ్రీజ ఆకుల-అర్చన, పురుషుల డబుల్స్‌లో మానవ్ ఠక్కర్-హర్మీత్ దేశాయ్ విజయం సాధించారు.

# దివ్యాంగులం.. ఆటలూ ఆడగలం

**ఒలింపిక్స్ ముగిసిన రెండు వారాల తర్వాత పారిస్ వేదికగా ఆగస్టు 28 నుంచి దివ్యాంగ క్రీడాకారులు పోటీపడే పారాలింపిక్స్ ప్రారంభమయ్యాయి. ఒలింపిక్స్ ప్రారంభోత్సవం పడవలపై మార్చ్‌ఫాస్ట్ సాగితే, పారాలింపిక్స్ మార్చ్‌ఫాస్ట్ రహదారిపై జరిగింది. పారాలింపిక్స్ 11 రోజులు నిర్వహిస్తారు. 'పారాలింపిక్' అనే పదం గ్రీక్ ప్రిపోజిషన్ 'పారా' (పక్క పక్కన), 'ఒలింపిక్స్' అనే పదాల నుంచి వచ్చింది. పారాలింపిక్స్ ఒలింపిక్స్‌కు సమాంతరం. కండరశక్తి, బలహీనమైన నిష్క్రియాత్మక కదలిక, అవయవ లోపం, కాలు పొడవు వ్యత్యాసం, లెస్ ఆట్రెస్ (మరుగుజ్జుత్వంతో సహా ఇతర వర్గాల్లో ఒక దానికి సరిపోని అథ్లెట్లు) హైపర్‌టోనియా, అటాక్సియా, అథెటోసిస్, దృష్టిలోపం, మేధోపరమైన బలహీనత వంటి వర్గాలువారు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చు. వీరిని పారాలింపియన్స్ అంటారు.**

- 1948, జూలై 29న లండన్‌లో జరిగిన ఒలింపిక్స్ ప్రారంభోత్సవం రోజున డాక్టర్ లుడ్విగ్ గుట్‌మాన్ వీల్‌చైర్ అథ్లెట్ల కోసం మొదటిసారి పోటీని నిర్వహించారు. దీనికి అతను స్టోక్ మాండెవిల్లే గేమ్స్ అని పేరు పెట్టాడు. ఈ క్రీడల్లో యుద్ధంలో గాయపడిన 16 మంది పురుషులు, మహిళలు ఆర్చరీలో పాల్గొన్నారు. ఆ తర్వాత స్టోక్ మాండెవిల్లే గేమ్స్ పారాలింపిక్స్‌గా మారాయి. పారాలింపిక్స్ తొలిసారి 1960 రోమ్‌లో నిర్వహించగా 23 దేశాల నుంచి 400 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. 1976లో పారాలింపిక్స్ చరిత్రలో మొట్టమొదటి వింటర్ పారాలింపిక్స్ గేమ్స్ జరిగాయి. 1968లో టెల్‌అవీవ్ (ఇజ్రాయెల్)లో జరిగిన పారాలింపిక్స్‌లో భారతదేశం అరంగ్రేటం చేసింది. 1972లో పాల్గొని, ఆ తర్వాత ఆడలేదు. మళ్లీ 1984 నుంచి క్రమం తప్పకుండా పాల్గొంటున్నది.
- 1972లో భారతదేశం తొలిసారి పారాలింపిక్స్‌లో మురళీకాంత్ పేట్కర్ స్విమ్మింగ్ 50 మీ. ఫ్రీ స్టైల్ 3లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. 2020 టోక్యో పారాలింపిక్స్‌లో భారత్ 5 స్వర్ణాలు, ఎనిమిది రజతాలు, ఆరు కాంస్యా (మొత్తం 19)లతో పతకాల పట్టికలో 24వ స్థానంలో నిలిచింది.

**సమాచారం**

ప్రారంభం- ఆగస్టు 28
ముగింపు- సెప్టెంబర్ 8



ప్రారంభ వేదిక- ప్లేస్ డి లా కాంకర్డ్
ముగింపు వేదిక- స్టేడ్ డి ఫ్రాన్స్ స్టేడియం

- అంతర్జాతీయ పారాలింపిక్స్ సంఘం అధ్యక్షుడు- ఆండ్ర్యూ పార్‌సన్ (బ్రెజిల్)
- అంతర్జాతీయ పారాలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు- డువాన్ కాలే (న్యూజిలాండ్)
- భారత్ పారాలింపిక్ సంఘం అధ్యక్షుడు- దేవేంద్ర ఝాఝరియా
- భారత్ పారాలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు- సత్యప్రకాశ్
- భారత క్రీడాకారుల బృందానికి చెఫ్ డి మిషన్- సత్యప్రకాశ్
- ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నది- భాగ్యశ్రీ జాదవ్
- భారత పతాకధారి- సుమిత్ అంటిల్
- ప్రారంభకులు- ఇమాన్యుయెల్ మాక్రాన్ (ఫ్రాన్స్ అధ్యక్షుడు)
- పాల్గొనే దేశాలు- 168 (తటస్థ, శరణార్థి జట్లతో కలిపి)
- మొత్తం పాల్గొనే క్రీడాకారులు- 4,400
- మొత్తం క్రీడలు 22
- క్రీడాంశాలు- 549
- క్రీడా వేదికలు- 18
- ఐపీసీ (అంతర్జాతీయ పారాలింపిక్ కమిటీ) ఏర్పడింది- 1989, సెప్టెంబర్ 22
- ప్రధాన కార్యాలయం- బాన్ (జర్మనీ)
- భారత్ పాల్గొంటున్న క్రీడలు- 12
- భారత అథ్లెట్లు పోటీపడుతున్న పతకాంశాలు- 69
- భారత పురుష అథ్లెట్లు- 52
- భారత మహిళా అథ్లెట్లు- 32

**భారత్ పాల్గొనే క్రీడాంశాలు**

## పారాలింపిక్స్ అవలోకనం

- ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, కనోయింగ్, సైక్లింగ్, బ్లైండ్ జూడో, పవర్ లిఫ్టింగ్, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, తైక్వాండో
- అథ్లెటిక్స్ నుంచి అత్యధికంగా 18 మంది పాల్గొంటున్నారు.

**విశేషాలు**

- పారాలింపిక్స్ గీతం- 'హేమ్నే డీ ఎల్ అవెనిర్'. థియరీ డార్నిస్ స్వరపరిచారు. 1996లో ఈ గీతాన్ని అధికారికంగా ఆమోదించారు.
- అధికారిక థీమ్ సాంగ్- పారాలింపిక్స్ అధికారిక థీమ్ సాంగ్ 'పరేడ్'. దీన్ని విక్టర్ లే ఆన్నే స్వరపరిచాడు. ఆర్కెస్ట్రర్ నేషనల్ డి ఫ్రాన్స్ ద్వారా రికార్డు చేశారు.

**చిహ్నం**

- ఎరుపు, నీలం, ఆకుపచ్చ రంగులతో కూడిన అజిటోస్ (లాటిన్‌లో.. 'నేను ముందుకెళ్లగలను)ను పారాలింపిక్స్ చిహ్నంగా భావిస్తారు.

**నినాదం**

- 'స్పిరిట్ ఇన్ మోషన్'. ఈ నినాదాన్ని 2004లో ప్రవేశ పెట్టారు. ఇది ప్రతి పారాలింపియన్ బలమైన సంకల్పాన్ని సూచిస్తుంది.

**జ్యోతి**

- హాలీవుడ్ స్టార్ జాకీచాన్ క్రీడా జ్యోతిని పట్టుకొని పారిస్ వీధుల్లో తిరిగారు.

**పరేడ్**

- 'చాంప్స్ ఎలీసీస్' నుంచి 'ప్లేస్ డి లాలా కాంకర్డ్' వరకు జరిగింది.

**ఒకే నగరం, ఒకే వేదిక**

- ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలు 1988 నుంచి ఒకే నగరంలో, ఒకే వేదికలో నిర్వహిస్తున్నారు.

**పారా ఆర్చరీ**

- పారా ఆర్చరీలో చేతులు కాకుండా పాదాలను మాత్రమే ఉపయోగించి లక్ష్యాన్ని ఛేదించాలి.

**తటస్థ దేశాలు**

- ఉక్రెయిన్‌తో యుద్ధ నేపథ్యంలో రష్యా, బెలారస్ అథ్లెట్లు తమ దేశ జాతీయ జెండాలను పట్టుకొనే అవకాశం లేదు. పారాలింపిక్స్ ప్రారంభ, ముగింపు ఉత్సవాల్లో 'తటస్థ దేశాలు' పాల్గొనేందుకు అనుమతి లేదు.
- రష్యా తరపున 88 మంది, బెలారస్ తరపున 8మంది ఆడుతున్నారు.

**రెఫ్యూజీ పారాలింపిక్ టీం (పారాలింపిక్ శరణార్థి జట్టు)**

- ఆరు దేశాల్లో ఆతిథ్యం పొందుతున్న ఎనిమిది మంది అథ్లెట్లు, ఇద్దరు గైడ్ రన్నర్‌తో కూడిన శరణార్థి బృందం పారిస్ పారాలింపిక్స్‌లో ఆరు క్రీడల్లో ఆడుతున్నారు. పారా టేబుల్ టెన్నిస్, పారా తైక్వాండో, పారా ట్రయథ్లాన్, వీల్‌చైర్ ఫెన్సింగ్ అనే ఆరు క్రీడల్లో పాల్గొంటున్నారు. తొలిసారి పారాలింపిక్స్ శరణార్థుల జట్టు 2016లో రియోలో పాల్గొన్నారు.

**మేధోపరమైన వైకల్యం ఉన్న క్రీడాకారులు**

- ఈ వైకల్యం ఉన్న క్రీడాకారులు పారా అథ్లెటిక్స్, పారా స్విమ్మింగ్, పారా టేబుల్ టెన్నిస్ విభాగాల్లో మాత్రమే పాల్గొనాలి.

**ట్రాన్స్‌జెండర్**

- పారిస్‌లో జరిగే పారాలింపిక్స్‌లో తొలిసారి ఇటలీకి చెందిన వాలెంటియా పెట్రీ (50) అనే ట్రాన్స్ జెండర్ 200 మీ., 400 మీ. పరుగు పందెం టీ12 కేటగిరీలో పాల్గొంటుంది.
- పారాలింపిక్స్ చరిత్రలో స్టేడియంలో కాకుండా బహిరంగ ప్రదేశంలో తొలిసారి ప్రారంభోత్సవం
- పారిస్‌లో అరంగేట్రం చేసిన నూతన క్రీడలు పారా సైక్లింగ్, పారా జూడో, పారా రోయింగ్
- ఒలింపిక్స్‌లో లేని రెండు క్రీడలు గోల్ బాల్, బోచియా పారాలింపిక్స్‌లో ఉన్నాయి.
- చైనా నుంచి అత్యధికంగా 282 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. తర్వాతి స్థానంలో బ్రెజిల్ (255) ఉంది.

**పారాలింపిక్స్‌లో భారత్**

- భారత్ నుంచి తొలిసారి జోగిందర్ సింగ్ రజతం, 2 కాంస్యాలు మొత్తం మూడు పతకాలు సాధించాడు.
- అవని లేఖరా 2020 టోక్యోలో జరిగిన పారాలింపిక్స్ షూటింగ్‌లో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా నిలిచింది.
- పారాలింపిక్స్‌లో పారా సైక్లింగ్‌లో తొలిసారి భారత్ పాల్గొంటుంది.
- 2016 రియో పారాలింపిక్స్‌లో షాట్‌పుట్ ఎఫ్ 53 విభాగంలో దీపామాలిక్ తొలిసారి భారత్‌కు మహిళల కేటగిరీలో రజత పతకాన్ని అందించింది.
- పారాలింపిక్స్‌లో 1968 నుంచి భారత మహిళా అథ్లెట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఇప్పటి వరకు దక్కింది కేవలం నాలుగు పతకాలే. ఇందులో 2021 టోక్యోలోనే మూడు పతకాలు లభించగా.. అందులో అవని లేఖరా షూటింగ్ విభాగంలో రెండు పతకాలు సాధించింది.
- టోక్యోలో టేబుల్ టెన్నిస్ సీ4 విభాగంలో భవీనా పటేల్ రజతం సాధించింది.
- పారాలింపిక్స్ చరిత్రలో భారత్ ఇప్పటి వరకు 31 పతకాలు సాధించింది. ఇందులో 9 స్వర్ణాలు, 12 రజతాలు, 10 కాంస్యాలు, మొత్తం 31 పతకాలు ఉన్నాయి.
- టోక్యో పారాలింపిక్స్ పసిడి విజేత ప్రమోద్ భగత్ డోపింగ్ కారణంతో పారిస్ పారాలింపిక్స్‌కు దూరమయ్యాడు.
- భారత పారా అథ్లెట్ కోచ్ సత్యనారాయణ

**పారాలింపిక్స్‌లో తెలుగు వారు**

1) **జీవాంజీ దీప్తి:** ఈమెది వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం. పుట్టుకతోనే దీప్తికి మానసిక వైకల్యం. మహిళల టీ20 400 మీ. ఈవెంట్‌లో పాల్గొంటుంది.
మే నెలలో కోబ్ (జపాన్)లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 55.07 సెకన్ల టైమింగ్ వరల్డ్ రికార్డు సృష్టించింది. జీవాంజీ దీప్తి కోచ్ నాగపురి రమేష్.
2) **కొంగనపల్లి నారాయణ:** నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామానికి చెందిన ఇతడు జమ్మూలో సైనిక విధులు నిర్వహిస్తున్నప్పుడు మందుపాతర పేలి ఎడమ కాలు తీసేశారు. ఇతడు రోయింగ్, పీఆర్3 మిక్స్‌డ్ డబుల్స్, స్కల్స్ పీఆర్3 మిక్స్ 2ఎక్స్ ఈవెంట్లలో పాల్గొంటున్నాడు.
3) **షేక్ అర్షద్:** నంద్యాలకు చెందిన ఇతడు సైక్లింగ్‌లో పాల్గొంటున్నాడు. సీ2 వ్యక్తిగత టైమ్ ట్రయల్, సీ1-3, సీ1-3 1000 మీ. టైమ్ ట్రయల్, సీ2 3,000 మీ. వ్యక్తిగత పర్స్యూట్‌లో పోటీ పడుతున్నాడు.
4) **రొంగలి రవి:** అనకాపల్లి కే కోటపాడుకు చెందిన షాట్‌పుట్ క్రీడాకారుడు. ఇతడు పుట్టుకతోనే మరుగుజ్జు. షాట్‌పుట్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్‌గా కొనసాగుతున్నాడు.

మిగతా 6వ పేజీలో

## ఇప్పటివరకు పతకాలు సాధించిన భారత అథ్లెట్లు

1) మురళీకాంత్ పేట్కర్- హైడల్‌బర్గ్/పశ్చిమ జర్మనీ, 1972. స్విమ్మింగ్ 50 మీ. ఫ్రీ స్టైల్ 3, స్వర్ణం
2) భీంరావ్ కేసర్కర్- స్టోక్ మాండెవిల్లే/ యూఎస్ఏ, 1984. జావెలిన్‌త్రో ఎల్ 6, రజతం
3) జోగిందర్ సింగ్ బేడి- స్టోక్ మాండెవిల్లే/ యూఎస్ఏ, 1984. షాట్‌పుట్ ఎల్ 6, రజతం
4) జోగిందర్ సింగ్ బేడి- స్టోక్ మాండెవిల్లే/ యూఎస్ఏ, 1984. జావెలిన్‌త్రో ఎల్ 6, కాంస్యం
5) జోగిందర్ సింగ్ బేడి- స్టోక్ మాండెవిల్లే/ యూఎస్ఏ, 1984. డిస్కస్ త్రో ఎల్ 6, కాంస్యం
6) దేవేందర్ ఝాఝరియా- ఏథెన్స్/ గ్రీస్, 2004. జావెలిన్‌త్రో ఎఫ్ 44/66, స్వర్ణం
7) రాజేందర్ సింగ్ రాహెలు- ఏథెన్స్/ గ్రీస్, 2004. 56 కేజీల పవర్ లిఫ్టింగ్, కాంస్యం
8) గిరీషా నాగరాజే గౌడ- లండన్/ యూకే, 2012. హైజంప్ ఎఫ్ 42, రజతం
9) మరియప్పన్ తంగవేలు- రియో/ బ్రెజిల్, 2016. హైజంప్ ఎఫ్ 42, స్వర్ణం
10) దేవేందర్ ఝాఝరియా- రియో/ బ్రెజిల్, 2016. జావెలిన్‌త్రో ఎఫ్ 46, స్వర్ణం
11) దీపా మాలిక్- రియో/ బ్రెజిల్, 2016.మహిళల షాట్‌పుట్ ఎఫ్ 53, రజతం
12) వరుణ్ సింగ్ భాటి- రియో/ బ్రెజిల్, 2016. హైజంప్ ఎఫ్ 42, కాంస్యం
13) అవని లేఖరా- టోక్యో/ జపాన్, 2020. మహిళల 10 మీ. ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎస్‌హెచ్ 1, స్వర్ణం
14) సుమిత్ అంటిల్- టోక్యో/ జపాన్, 2020. జావెలిన్‌త్రో ఎఫ్ 64, స్వర్ణం
15) మనీష్ నర్వాల్- టోక్యో/ జపాన్, 2020. మిక్స్‌డ్ 50 మీ. పిస్టల్ ఎస్‌హెచ్ 1, స్వర్ణం
16) ప్రమోద్ భగత్- టోక్యో/ జపాన్, 2020. బ్యాడ్మింటన్ ఎస్ఎల్ 3, స్వర్ణం
17) కృష్ణ నాగర్- టోక్యో/ జపాన్, 2020. బ్యాడ్మింటన్ ఎస్‌హెచ్ 6, స్వర్ణం
18) భవీనా పటేల్- టోక్యో/ జపాన్, 2020. మహిళల టేబుల్ టెన్నిస్ క్లాస్ 4, రజతం
19) నిషాద్ కుమార్- టోక్యో / జపాన్, 2020. హైజంప్ టీ 47, రజతం
20) యోగేష్ కథూనియా- టోక్యో/ జపాన్, 2020. డిస్కస్ త్రో ఎఫ్ 64, రజతం
21) దేవేందర్ ఝాఝరియా- టోక్యో/ జపాన్, 2020. జావెలిన్‌త్రో ఎఫ్ 46, రజతం
22) మరియప్పన్ తంగవేలు- టోక్యో/ జపాన్, 2020. హైజంప్ టీ 63, రజతం
23) ప్రవీణ్ కుమార్- టోక్యో/ జపాన్, 2020. హైజంప్ టీ 64, రజతం
24) సింగ్‌రాజ్ అధానా- టోక్యో/ జపాన్, 2020. 50 మీ. ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎస్‌హెచ్ 1, రజతం
25) సుహాస్ యతిరాజ్- టోక్యో/ జపాన్, 2020. బ్యాడ్మింటన్ ఎస్ఎల్ 4, రజతం
26) సుందర్‌సింగ్ గుర్జర్- టోక్యో/ జపాన్, 2020. జావెలిన్‌త్రో ఎఫ్ 46, కాంస్యం
27) సింగ్‌రాజ్ అధానా- టోక్యో/ జపాన్, 2020. 10 మీ. ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎస్‌హెచ్ 1, కాంస్యం
28) శరద్ కుమార్- టోక్యో/ జపాన్, 2020. హైజంప్ టీ 63, కాంస్యం
29) అవని లేఖరా- టోక్యో/ జపాన్, 2020. మహిళల 50 మీ. ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎస్‌హెచ్ 1, కాంస్యం
30) హర్విందర్ సింగ్- టోక్యో/ జపాన్, 2020. రికర్వ్ ఓపెన్ ఆర్చరీ, కాంస్యం
31) మనోజ్ సర్కార్- టోక్యో/ జపాన్, 2020. బ్యాడ్మింటన్ ఎస్ఎల్ 3, కాంస్యం



అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605

